REGD. NO.A. 40 విడిప్రతి 0-2-0 1-3-57 శుక్రవారం

# జమీన్‌రైతు

సంపుటి 29 ; మేనేజింగుఎడిటర్ : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ; సంచిక 9

## తెలంగాణాలో కమ్యూనిస్టుసీటు కాంగ్రెస్ కైవసం!

## ప్రథమ పోలింగులో కాంగ్రెస్‌కు లభించిన ఘనవిజయం

### పార్లమెంటు స్థానాలు పెక్కింటిలో తిరుగులేని విజయసూచనలు

ఆంధ్రదేశంలో కాంగ్రెస్ విజయానికి నాందిప్రస్తావన జరిగింది. తెలంగాణాలోని ఇబ్రహింపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి విజయం పొందాడు. ఇతనితో పోటీజేసిన పి. డి. ఎఫ్. (కమ్యూనిస్టు). స్వతంత్ర అభ్యర్థులు ఓడిపోయారు. గతపర్యాయం యీస్థానం కమ్యూనిస్టులది. పోటిజరిగిన యీనియోజకవర్గ ప్రథమఫలితం కాంగ్రెస్ విజయానికి నాంది. పోటీలేకుండా యిదివరలో నాలుగు స్థానాలు కాంగ్రెస్‌కు లభించాయి. దీనినిబట్టి తెలంగాణాలో ఎలక్షన్‌గాలి ఎటువైపు వీస్తున్నదీ గమనించవచ్చు. ఇబ్రహింపట్నం విజయంతో 301 మంది సభ్యులుగల ఆంధ్రశాసనసభలో కాంగ్రెస్‌బలం 151 అయింది. అంటె ఆంధ్రలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆరేళ్లపాటు అడ్డగలవారుండరన్నమాట.

ఆంధ్ర తెలంగాణాలలో జరిగిన పార్లమెంటు ఎన్నికలలో 25 తేది పోలింగునుబట్టి అత్యధిక స్థానాలు కాంగ్రెస్‌కు లభించగల సూచనలు స్పష్టముగా కనబడుతున్నవి.

ఆంధ్రలో కమ్యూనిస్టులు బలంగలిగిన సర్కారు జిల్లాలలోనే మొదటి పోలింగు వార్తలుజూస్తే, యీపార్టీ యెక్క ఆంధ్రలో గెల్చేక్కడెదనేది నిర్ధారణ చేసుకోవచ్చు.

అసలు యీ దఫా కమ్యూనిస్టుపార్టీ చాల స్థానాలను పోటీచేయకుండా వదిలేసింది. కొన్నిచోట్లమాత్రం తమ పార్టీ అభ్యర్థులను పెట్టుకొని, తమ యావచ్ఛక్తిని ఆ నియోజక వర్గాలమీద కేంద్రీకరిస్తున్నా, ఫలితం కనుపించడంలేదు.

ఆంధ్రలో ముఖ్యమైన పార్లమెంటు స్థానాల పోటీల సరళిని పరిశీలిద్దాము.

* * *

నెల్లూరులో కమ్యూనిస్టు అభ్యర్థిలేడుగాని ప్రజాపార్టీస్వతంత్రఅభ్యర్థులనుబలపరుస్తున్నారు పార్టీ నాయకులు, తీర్మానాలుయీఅభ్యర్థులకు అనుకూలంగా వుండవచ్చుగాని, సాధారణ సభ్యులు, సానుభూతిపరులుమాత్రం స్వతంత్ర అభ్యర్థికి పనిచేయడంలేదు. అరుణ పతాకం అన్నది నెల్లూరు జిల్లాలో వెతికినా కనుపించడంలేదు. వెంకటగిరి నియోజక వర్గంలో 25 తేది జరిగిన పోలింగును బట్టిచూస్తే, యిదే విధంగా తక్కిన నియోజక వర్గాలలో గూడా వుంటే, ప్రజాపార్టీ - స్వతంత్ర అభ్యర్థులకు డిపాజిట్లుగూడా దక్కవని చెప్పవచ్చు.

* * *

నెల్లూరు కార్మేట్లు, ఎర్రజెండాలు, కా కా లు అన్నీ మార్క్సుపురం ఎగురుతయ్యాయి. బాలిరెడ్డిగారికి నెల్లూరు జిల్లాలోని మూడు నియోజక వర్గాలలో అన్ని వర్గాలు అహరహం కృషి చేస్తున్నవి. కర్నూలు, గుంటూరు జిల్లాలలోని నియోజక వర్గాలలో గూడా యిదే విధంగా జరుగుతు

—కొరవ 12 పేజీలో


### "స్వాతంత్ర్య పరిరక్షణకు, దేశాభ్యుదయానికి పండిట్ నెహ్రూ అవసరం ఎంతైనా వుంది"

—కమ్యూనిస్టు నాయకుడు డాంగే

ప్రధాని నెహ్రూకు విమాన ప్రమాదం తప్పిన సందర్భంలో కమ్యూనిస్టు అగ్రనాయకుడు శ్రీ యస్. ఏ. డాంగే యీ ప్రకటన గావించారు.

" శ్రీ నెహ్రూ దేశానికి పెన్నిధివంటి వ్యక్తి. వారు అన్ని ప్రమాదాలను అధిగమించాల. విభేదాలున్నా, నెహ్రూ యిప్పుడు యికముందుగూడా స్వాతంత్ర్య పరిరక్షణకు, దేశాభ్యుదయానికి అవసరమైన వ్యక్తి అని కమ్యూనిస్టుపార్టీ విశ్వాసం. "

కమ్యూనిస్టులుగూడా నెహ్రూ నాయకత్వాన్ని ఎంత అవసరంగా భావిస్తున్నారో చూడండి. ఓటర్లారా! కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు చేసి నెహ్రూ నాయకత్వాన్ని బలపరచండి.




### కాంగ్రెసుకోటివ్వరా, తమ్ముడా, కాంగ్రెసె గెల్పించరా!

తక్కినపక్షాలు తుక్కు దుమారము
చక్కనిమార్గాన నరిజేసిరక్షించు ॥ కాం ॥
రక్తపాతమె యితర రాజ్యాలగమ్యాలు
శక్తవంత మహింస శాంతిసాధనజేయు ॥ కాం ॥
గాంధివేసినబాట క్రమము దప్పనిమాట
నెహ్రూప్రధానిచే నియమము దప్పనికోట ॥ కాం ॥
పేదసాదలపట్ల ప్రేమానురాగంబు
కూటి గుడ్డ సమస్య మేటిగాతీర్చేటి ॥ కాం ॥
రాజుల్, జమిందార్ల, రహినగ్రహారీకుల
రక్తపాతములేక లాఘవంబుగతీసె ॥ కాం ॥

—కొరవ 7 పేజీలో

ఎలక్షన్ వార్తలు ★★★

# పంజాబులో కమ్యూనిస్టులు దుమ్ములో కలిశారు!

## 20 వేల మెజారిటీతో ముఖ్యమంత్రి విజయం

## తెలంగాణాలో విజయం కాంగ్రెస్ కే




భారతారణ్యంలో చీకు చింత లేకుండా
కాపాడగలిగింది ఒక్క కాంగ్రెస్‌సింహమే!
తక్కిన పక్షాలన్నీ ధాడే, ధాడే!

### కాంగ్రెసు విజయ దుందుభి

పంజాబు రాష్ట్రంలో యిప్పటికిప్పుడే కాంగ్రెసు విజయ దుందుభులు మార్మ్రోగుచున్నవి. పంజాబు ముఖ్యమంత్రి ప్రతాప్‌సింగ్ కైరాన్ 20 వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందాడు. ఆయనతో పోటీచేసిన కమ్యూనిస్టు అభ్యర్థి దుమ్ములో కలసిపోయాడు. ఏ ని యోజకవర్గంలో జూచినా కాంగ్రెసుఅభ్యర్థులు ఏడు, పది, పదిహేను వేల మెజారిటీతో గెలుపొందు తున్నారు. ఇప్పటికిప్పుడే పంజాబులో పోటీ జరిగి లెక్క పెట్టిన 7స్థానాలలో అందరూ కాంగ్రెస్ అభ్యర్థులే గెలుపొందారు.

పంజాబ్‌లో నలుగురు జనసంఘం, ఒక కమ్యూనిస్టు, 5 గురు స్వతంత్ర అభ్యర్థులకు డిపాజిట్లు గల్లంతు అయినవి. దీనినిబట్టి గాలి ఎటు వీస్తున్నదో సులభంగా అర్థం చేసుకో వచ్చు. కాంగ్రెసుకు అఖండవిజయం, ప్రతి పక్షాలకు ఓటమి అనేది తేలిపోయిందిగదా!

### ఎలక్షన్ ప్రచారం ముగిసింది


దాదాపు ఎలక్షన్ ప్రచారం ముగిసినట్లే. గత పర్యాయం దాదాపు అన్ని రాష్ట్రాలల్లోను పర్యటించి ఎలక్షన్ ప్రచారం చేసింది ప్రధాని నెహ్రూగారొక్కరే. క్రిందటిసారి జరిగిన ఎన్నికలనాటికంటే యీసారి అఖిలభారత నాయకుల పర్యటన హెచ్చుగా జరిగిందనే చెప్పవలసివుంది. ఈసారి ప్రధాని నెహ్రూ దేశంలో పదివేల మైళ్ళు పర్యటించి ఒకటిన్నర కోట్ల ప్రజలకు ఉపన్యసించారట. వారితో కలసి, కాంగ్రెసు అధ్యక్షులు ధేబర్, కార్యదర్శి శ్రీమన్నారాయణ్, కేంద్రమంత్రులు శ్రీ గోవిందవల్లభ్ పంత్, శ్రీ మొరార్జీ దేశాయి గారలు మొత్తం ఓటర్లలో నూటికి 40 మందికి కాంగ్రెసు సందేశాన్ని అందజేశారంటే గొప్ప విశేషమనే చెప్పాల. కొంతవరకు కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి అజయఘోష్ కమ్యూనిస్టులు పోటీచేస్తున్న రాష్ట్రాలన్నింటిలో పర్యటించినట్లే. ప్రజాసోషలిస్టు, జనసంఘ నాయకులు ఉత్తర భారతంలో కొన్ని ప్రాంతాల్లోనే ఎలక్షన్ ప్రచారం చేయగలి గారు.

ఈసారి ఎలక్షన్ ప్రచారం హెచ్చుగా జరిగినా, కాంగ్రెసు తన కార్యక్రమాన్ని వాదనాపటిమతో ప్రచారం చేసుకోగలిగింది. ప్రతిపక్షాలు క్రిందటిసారివలె, తీవ్ర విమర్శలతో ప్రచారాన్ని చేసుకోలేకపోయినవి. ఎంత సేపూ "బలమైన ప్రతిపక్షం" వుండాలంటూ నిస్సారమైన, ప్రచారాన్ని చేసుకోగలిగినవి. ప్రజల్లో ఒక విధమైన స్థబ్దత వుండడంతో, గత పర్యాయంకంటే యీసారి తక్కువ వోట్లు పోలు కాగలవనిపిస్తున్నది.

### పోలింగు ప్రథమ ఘట్టం

ఇండియన్ యూనియన్ రెండవ జనరల్

—8 వ పేజీలో



### రాపూరు - వెంకటగిరి తాలూకాలలో

★ ★

# కాంగ్రెస్ అభ్యర్థులకు 25 వేల ఓట్ల మెజారిటీ

## వెంకటరంగం, నానాదాసుగార్లకు ఏజంట్లుగూడా దొరకలేదు

### కాంగ్రెసుకు 100 కి 90 ఓట్లునిచ్చిన పోలింగు స్టేషన్లుగూడా అనేకమున్నాయి.

25 తేది వెంకటగిరి నియోజకవర్గం (వెంకటగిరి, రాపూరు తాలూకాలలో) పోలింగు జరిగింది. పోలింగు పరిస్థితులు పరిశీలించడానికి 24 తేది రాత్రి బయలుదేరి, 25 తేది 330 మైళ్లు పర్యటించి, దాదాపు 60 పోలింగు స్టేషన్లకు పైగా చూచాము. దారిపొడవునా ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పట్ల ప్రజల భక్తి విశ్వాసాలు, వుత్సాహముచూచి మాకు ఆశ్చర్యమేసింది.

24 తేది అర్ధ రాత్రి సమయంలో రాపూరుకు పోతున్న మాకు, అప్పుడే నిర్విరామంగా కాంగ్రెస్ అభ్యర్థులకు ప్రచారంచేసి తిరిగి వస్తుండిన గూడూరు ఛైర్మన్ శ్రీ సిద్దయ్య నాయుడుగారు కనుపించి కాంగ్రెస్ విజయం పట్ల వుత్సాహకరమైన వార్తలు చెప్పారు.

* * *

తెల్లవారేసరికి రాపూరు చేరాము. ఈ గ్రామంలో రెండు భిన్నవర్గాలకుచెందిన ఏటూరు కృష్ణారెడ్డి, గంగిశెట్టి వెంకటరత్నంగారలు ఏకంగా చేసవనే కాంగ్రెసు సేవలో నిమగ్నులైవుండడం మాకు అపూర్వంగా తోచింది. గ్రామ పార్టీలు ఎన్నివున్నా, దేశాభ్యుదయ కారకమైన కాంగ్రెస్ విజయం ప్రధానంగా పరిగణించినవారి వైఖరి యితరులకు గూడా ఆదర్శప్రాయం.

* * *

పోలింగు ప్రారంభ సమయానికి వెంకటగిరికి చేరాము. మధ్యాహ్నం వరకు యీ తాలూకాలోని 30 గ్రామాలు చూచాము. గ్రామాలలో ఎక్కడచూచినా ప్రజలు కాంగ్రెసును గొప్పగా గెలిపించడానికి చూపిస్తున్న వుత్సాహం ప్రతిచోట చూడగలిగాము. నూటికి 30 కన్నామించి పోలుగావనుకున్న మాకు, పలుగోడు, డక్కిలి, నిడిగల్లు, మాటుమడుగు, కయ్యూరు, బాలాయపల్లె, ఆలిమిలి, వజ్జావారిపాలెం, మేనకూరు, కుందాం వెంబులూరు, మోపూరు, లింగసముద్రం మున్నగు గ్రామాలలో నూటికి 50 నుండి 60 వరకు ఓట్లు పోలుగావడం చూచి మాకెంతో వుత్సాహము, ఆనందముకల్గింది. దారిడొంకలులేని, రాజకీయ పరిజ్ఞానం తక్కువనుకునే యీ కుగ్రామాలలో గూడా ప్రజలు ప్రజాస్వామ్య ధర్మమును గుర్తించడం విశేషం గదా!

ముక్కాలపాడు, వింధలి, తాళ్ళపల్లి, దేవులపల్లి వగైరా కొద్ది గ్రామాలలో మాత్రం నూటికి 30 ఓట్లకంటే తక్కువ పోలైవుండవచ్చుగాని, తక్కిన గ్రామాలలో నూటికి 35 నుండి 40 వరకు పోలయినవని తెలిసింది.

పల్లెలలో ఎక్కడా అరుణపతాకం కనుపించలేదు; వెంకటరంగంగారి భానుడు ఉదయించలేదు; నానాదాసుగారి ఖాణం ఫారలేదు. మేము స్వయంగా సేకరించిన సమాచారాన్నిబట్టి, తెలిసిన విశ్వసనీయమైన వార్తలనుబట్టి, వెంకటగిరి తాలూకాలోని ఏ పోలింగులలోగూడా కాంగ్రెస్ అభ్యర్థులకు నూటికి 80 ఓట్లు కంటే ఏ పరిస్థితుల్లోను తక్కువ రావని తేలింది. వెంకటరంగం, నానాదాసు గార్లకు నూటికి పది ఓట్లకంటే ఎక్కువ రావంటే అతిశయోక్తిగాదు, ప్రచారపు వార్తగాదు. అసలు వీరికి వెంకటగిరి టవునులో తప్ప, గ్రామాలలో ఏజంట్లుగాని, వలంటీర్లుగాని ఎక్కడా ఒక్కరూ లేరంటే మీకు ఆశ్చర్యం కలుగుతుంది. వీరికి పడిన పది ఓట్లూ చూపులేనివారివి, తెలియనివారివిగా వుంటవిగాని, తెలిసి పడినవి కావని ఒక పరిశీలకుడన్నమాట సత్యదూరం కాదేమో! తాలూకాలో మొత్తం దాదాపు 21 వేలఓట్లు పోలైనట్లు తెలుస్తున్నది. గ్రామాలలో యీ చైతన్యానికి, కాంగ్రెసు బలానికి శాసనసభ్యులు శ్రీ వెంకటస్వామిరెడ్డి, అల్లం కృష్ణయ్య, రామానాయుడు ప్రభృతుల కృషే కారణమని చెప్పక తప్పదు.

* * *

ఇక వెంకటగిరి టవునులో కమ్యూనిస్టు గోత్రీయుడు వీరం రామనాథం తప్పితే, కాంగ్రెసు ప్రతిపక్షీయులకు మనిషిలేరు. వెంకటరంగం, నానాదాసుగార్ల జండాలుగాని, ఎలక్షను గుర్తులుగాని, ఏ సందడీ కనుపించలేదు. టవునులోని 14 బూతులలో నాల్గింటిలో తప్ప యీ ప్రతిపక్ష అభ్యర్థుల ఏజంట్లు కనబడలేదు. వీరుగూడా నెల్లూరు నుండి దిగుమతైనవారే. టవునులో 4766 ఓట్లు (అంటే నూటికి 40) పోలైనవి. ఇందులో ఏ ఏడెనిమిది వందలు వెంకటరంగం, నానాదాసు గార్లకు పోయివుంటే అధికంలో అధికమన్నారు. తక్కినవన్నీ కాంగ్రెస్ అభ్యర్థులకే! టవునులో కె. యల్. నారాయణరావు, పుదుచ్చేరి రామకృష్ణయ్య, తిరువెంగడం నాయుడు ప్రభృతులు మంచి కృషి చేశారు.

* * *


### రాపూరు తాలూకా

ఈ తాలూకాలో పోలింగు కూడా కాంగ్రెస్ వాదులకు నూతనోత్సాహాన్ని కల్గించే విధంగానే వుండినది. రాపూరు తాలూకాలో స్థానిక నాయకుల ప్రచారమేగాక, శ్రీ సిద్దయ్య నాయుడుగారి అవిరామ కృషి ప్రత్యేకంగా చెప్పుకోదగింది. అనారోగ్యంతోనే నాయుడుగారు రాత్రింబవళ్లూ తిరిగి పనిచేయడం అభినందించ దగినవిషయం.

తాలూకా మొత్తంమీద సైదాపురం, పొదలకూరు, పెనుబర్తి, దామూరు, కలు

—తరవ 9వ పేజీలో

కాంగ్రెస్ ఎన్నిక చిహ్నం కాడెద్దులు



పై గుర్తుగల పెట్టెలోనే మీ ఓట్లు వేయప్రార్థన




ఘనత నేనుగనెక్కి కుక్కలనుగాంచి
భయపడగనేల? కాంగ్రెసభ్యర్థివర్య!

# నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

## శ్రీహరికోట రోడ్డు

"నెల్లూరు పేటనుండి శ్రీహరికోటవరకు రోడ్డువేస్తామని వాగ్దానం చేస్తేనే గాని మేము ఎలక్షన్లలో పాల్గొనము" అని తీర్మానించారట ఆ ప్రాంతీయులు.

కాని సాధ్యమయ్యేదెవరు? జిల్లాబోర్డు తరపున రోడ్డువేయవలసి వున్నది. అది కేంద్ర స్థాయి పనిలోపని. అయితే ఏ10 లక్షలో ఖర్చు చేయవలసి యున్నది. ఇది జిల్లాబోర్డుకూడా చేయలేదు. అయితే ప్రభుత్వం మద్రాసు ప్రాంతాలకు, వనకజిల్లా ప్రదేశాలకు యిచ్చే గ్రాంటులోనుండి జరిగవలసి యున్నది.

ఈ రోడ్డు ప్రాముఖ్యం చెప్పవలసినది గానిది. అత్యంత అవసరమైనది. సముద్రంలోవున్నా ఏ అండమాను నికోబార్ దీవులకంటెకూడ అధ్వాన్నంగా వున్నది. మలేరియాబాధ చెప్పడానికి వీల్లేదు. ప్రతి మనిషి బోదకాలుతో, మలేరియాజ్వరం బిళ్ళలలో (స్లీపిక్ ఎలార్జిమెంటు) బాధపడేవారే. మంచి నీళ్ళ వసతి లేదా ప్రజలు. ఆప్రదేశం జాస్తివానుహాపారవంతమైంది. కమలాలు, టెంకాయలు, మునగకాయలు వగైరా ఫలజాతులన్నీ మహావెక్కగా ఫలిస్తవి. యిక్కడ ప్రయాణం చేయవలయునంటే ప్రక్రియ కావేరి ఉప్పునీటి పరిమ్మలో తెడనుండి 18 మైళ్ళు ప్రయాణం చేయవలెను.

అయితే చేస్తే దీనికొక పదుపాయమున్నది. నెల్లూరు పేటనుండి శ్రీ హరికోటకు రోడ్డు వేయడం ఒకటి. ఆ వివరాలు తర్వాత.

## "ప్రౌఢకవి" శ్రీ కోట శాస్త్రి

వెంకటగిరి రాజాగారి కళాశాల ఆంధ్రభాషాధ్యాపకులు శ్రీ కోట సుబ్రహ్మణ్య శాస్త్రిగారు రచించిన "భారతాభ్యుదయము" కావ్య ఆవిష్కరణ సందర్భంలో, శ్రీ శాస్త్రిగారికి "ప్రౌఢకవి" అను బిరుదమును ప్రసాదించి సత్కరించిరి. ఆవిష్కరణ సభకు శ్రీ తూములూరు శివరామయ్య పంతులుగారు అధ్యక్షత వహించిరి. శ్రీ ఇంగువ శ్రీకృష్ణయ్యగారు సభను ప్రారంభింపగా, "రంగసింహ" రమణరావు ఎం. ఏ. గారు కావ్యపఠనం గావించిరి. శ్రీయుతులు దీపాల పిచ్చయ్య శాస్త్రి, పినుపాటి విశ్వేశ్వరశాస్త్రి, దర్భా వెంకటకృష్ణమూర్తి ప్రభృతులు శాస్త్రిగారి రచనా కౌశలమును గూర్చి ముచ్చటించిరి.

## కావలి గ్రంధాలయ సభ్యుడు

26 తేది జరిగిన తాలూకా పంచాయితీ అధ్యక్షుల సమావేశంలో గ్రంథాలయ సంఘానికి శ్రీ గొట్టిపాటి కొండపనాయుడుగారు సభ్యుడుగా ఎన్నికోబడ్డారు.

తాలూకా పంచాయతీ అధ్యక్షుల సంఘానికి శ్రీ పువ్వులపల్లి హరిశ్చంద్రారెడ్డిగారు అధ్యక్షులుగా, శ్రీ వ. టేకు వరదారెడ్డిగారు వుపాధ్యక్షులుగా, పుట్టంరెడ్డి రామిరెడ్డిగారు కార్యదర్శిగా ఎన్నికోబడ్డారు.

## విద్యుత్ సరఫరా అబందర

నాలుగారి కింపెనీ నెల్లూరు పట్టణంలో విద్యుత్ సరఫరా చేస్తుండినప్పుడు లైట్లు ఆరిపోవడం చాల అనుమగా వుండేది. ఎప్పుడైనా పొరపాటున జరిగితే ప్రజాభిప్రాయానికి వారు తలయొగ్గేవారు. ఆ టు పి మ్మ ట ధర్మల్ స్టేషన్ విద్యుచ్ఛక్తి సరఫరా చేస్తున్నప్పుడు కన్యాకుమర్సు నుండి ఏ పిర్యాదు వుండేదికాదు. కాని నేడు మద్రాసుఖండంనుండి జరిగే విద్యుత్ సరఫరా చాల అబందరగా వుండడం విచారకరమైన విషయం. ప్రతిదినం రాత్రివేళ 9 గం॥ప్పుడు విద్యుత్ దీపాలు ఆరిపోతున్నవి. పరీక్షలకు సిద్ధమౌతున్న కాలేజి, హైస్కూలు విద్యార్థులు అసౌకర్యం పాలౌతున్నారు. విద్యుత్ శాఖాధికారులు యీ అబందరను తొలగించుటకు తక్షణం కృషి చేయడం అత్యంతావశ్యకం.

## గవర్నరు రాక

ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ చందూలాల్ మాధవలాల్ త్రివేదిగారు ఏప్రిల్ నెలలో నెల్లూరుకు సందర్శించ నున్నారని తెలుస్తున్నది. ఇంతవరకు వారిపర్యటన కార్యక్రమంగురించి అధికారప్రకటనగాని, ధృవీకరణగాని లేదు.

—తరువాత 10 వ పేజీలో



## మునుపటి ఆదరాన్నే చూపండి

### నెల్లూరు నియోజకవర్గ ఓటర్లకు శ్రీ ఏ. సి. విజ్ఞప్తి.

"గత ఎన్నికలలో నెల్లూరు నియోజకవర్గ ఓటర్లు కమ్యూనిస్టు అభ్యర్థి కంటె 8 వేల ఓట్లు అధికంగా యిచ్చి నాకు అఖండ విజయాన్ని చేకూర్చారు. నాపట్లచూపిన ఆదరంకంటె ఎక్కువగా పార్లమెంటుకు పోటీచేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులు శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డి, శ్రీ అంజనప్ప గార్లపట్ల జూపి, గొప్ప విజయాన్ని చేకూర్చ వలసిందిగా విజ్ఞప్తి జేస్తున్నాను".



17—2—57 తేది అల్లూరు (పేట) లో జరిగిన వివాహము: చిరంజీవి చిల్లకూరు వెంకురెడ్డి-సౌభాగ్యవతి అల్లంపాటి గిరిజ

## ... సోదె ...

(7 పేజీతరువ)

### నానాదాసు

ఈతంగు హరిజన - జాతేమొకాదు
క్రైస్తవుండని పెద్ద - గలభాగవుండి
అదిగాక పితిలో - అధమాధముండు
పెళ్లాము, భోలెడు - బిడ్డలు గలిగి
ఏమిచెడుకాలమో? యీప్రబుద్ధునికి
పార్లమెంటులో ఒక - బ్రాహ్మడియొక్క
అనుగుకూతును యాత - దపహరించాడు
బుద్ధి చెడుపుబెగాక - శుద్ధిజెడిపాడు
పెండ్లాడుటకు చట్ట - భీతియేర్పడియె
పెండ్లిపైపెండ్లి చె కురాని - బెడదవల్ల
హిందుమతమీడి యిస్లాము - నందుజేరి
కామకృష్ణతో వేగ - ని క్కానుగట్టి
వెంటనే తాను యిస్లాము - తంటవీడి
తిరిగి హిందువుగా - జేరతిప్పలుబడి
ఆర్యసామా ఒ గురువుల - నాశ్రయించి
మళ్ళిహిందువుగా - యిప్డు మారినాడు
అందువల్లనె "నానా" దా సాయెనేమొ?
నీతివీడుట సంఘపు - నియతిచెడుట
ఆలుబిడ్డలు గోడు గో - డనుట, దీన
గలుగు పాపాని కెవ్వరు - కర్తలన్న
పార్లమెంటుకు పంపిన - ప్రథమతప్పు
ఓటరులదిగదా మొగ - మోటమేల?
యింకనైనను బుద్ధొచ్చె - నెవరుగాని
యిట్టి భ్రష్టుల కో - టిచ్చు టెంతవెఱ్ఱి?
ఓట్లనివ్వరు. తప్పక - ఓడిపోను
మానుకొనమనిచెప్పరే - నానాదాసు.

---

## పెండ్లికట్నము రూ. 20

గూడూరు గోగినేనిపురం వాస్తవ్యులు శ్రీ కరణం రామమూర్తిగారు తన సోదరి సౌ॥ శేషమాంబగారిని, శ్రీ పెద్దు శేషగిరి రావుగారికిచ్చి 21—2—57 తేది గోగినేనిపురమున జరిపిన వివాహ సందర్భమున రామమూర్తి గారు రూ. 20/- లు. విరాళమిచ్చి జమీన్‌రైతు నిర్వాహకులకు సాయపడినందుకు మిక్కిలి కృతజ్ఞులము. వధూవరులకు మా మంగళాశీర్వాదములు.

—నెల్లూరు వెంకట్రామానాయుడు,
పత్రికాధిపతి.


కాంగ్రెస్‌కే మీ మాట!
కాడెద్దులకే మీ ఓటు!
దయచేసి
ఇవ్వండి
* * *
రాయవరపు శంకరయ్య & సన్సు
[Experts in Silks]
ట్రంకురోడ్డు — నెల్లూరు

# ప్రజాపార్టీకి శ్రీ దివి కొండయ్యచౌదరి రాజీనామా

# 'నెహ్రూనాయకత్వం, సుస్థిర ప్రభుత్వం దేశానికత్యంతవసరం'

## కాంగ్రెసు అభ్యర్థులను బలపరచ వలసిందిగా కందుకూరు ఓటర్లకు విజ్ఞప్తి.

### 'ప్రజారాజ్యం' సంపాదక వర్గంనుండి గూడా తొలిగారట

కందుకూరు శాసన సభ్యులు శ్రీ దివి కొండయ్యచౌదరిగారు ప్రజాపార్టీకి రాజీనామా యిచ్చారు.

వారి పత్రికటన పాఠమిది—

"జాతీయ అంతర్జాతీయ పరిస్థితులదృష్ట్యా మనదేశంలో సుస్థిరప్రభుత్వం అవసరం. నెహ్రూ జీ నాయకత్వం అత్యంతవసరం. కావున నేను యీరోజు ప్రజాపార్టీకి రాజీనామా చేశాను. నన్ను 'ప్రజారాజ్యం' పత్రిక సంపాదకవర్గం నుండి తొలగించమని గూడా కోరినాను. నన్ను కాంగ్రెసులో సాధారణ సభ్యునిగా చేర్చుకోనవలసిందని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షునికి వ్రాస్తున్నాను. శ్రీ గోపాలరెడ్డి, శ్రీ సంజీవరెడ్డి, శ్రీ దేబర్ గారలకు వుత్తరములు వ్రాస్తున్నాను. నా నియోజకవర్గంలోని ఓటర్లందరు యీవిషయం గమనించి కాంగ్రెసును బలపరచ వలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను."

శ్రీ కొండయ్యగారు యిప్పటికైనా రాజీనామా యిచ్చి బయటబడ్డందుకు అభినందిస్తున్నాము. వారు 22, 23 తేదులలో తమనియోజక వర్గంలోని మూండి, గుడ్లూరుఫిర్కాలలో పర్యటించి కాంగ్రెసు అభ్యర్థులు శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డి - అంజనప్పగారలకు ప్రచారం చేశారు. అక్కడ కాంగ్రెసుకు చాల అనుకూలంగా వున్నదట.

---

## ప్రధానికి ప్రమాదంతప్పింది

మంగుళూరునుండి రాయపూరు పోతున్న ప్రధాని నెహ్రూ "మేఘదూత" విమానం రెండు యింజన్లలో ఒకటి నిప్పంటుకొని, విమానాధికారి జాగ్రత్తవల్ల వెంటనే రాయచూరువద్ద విమానం క్రిందకు దించబడి, పెద్ద ప్రమాదం తప్పిపోయింది. తర్వాత పండిట్జీ మరో విమానంలో ప్రయాణంచేశారు. ఇంత ప్రమాదం జరిగితే ప్రధానికి చీమకుట్టినట్టు గూడా లేదు. "ఎందుకు భయపడతారు?" అన్నారు నెహ్రూ. ప్రధానికి గండం గడిచినందుకు యావద్భారతజాతి భగవంతునికి కృతజ్ఞత తెల్పుతున్నది.

---

## ఢంకా
(మొదటిపేజీకొరవ)

భూమిసంస్కరణాల పూర్తిచెయబోతుంది
అందరికి వుద్యోగ మలవరచగానుంది ॥
కులమతతత్వాల కూలద్రోసేసింది
అందర్ని సమముగా నాదరిస్తూవుంది ॥
ఇతరపక్షాలుచేసిన దేమియూలేదు,
కాంగ్రెసుచేసి నిష్కరణగాచూపింది ॥
ఇతరపక్షాలనాయకులేరిచూపండి
కాంగ్రెసునాయకుడు ఘనుడు
నెహ్రునుజూచి ॥ కాం ॥

---

## కాంగ్రెసుకు 65 స్థానాలు

27 తేదీ వరకు ప్రకటింపబడిన వివిధరాష్ట్రాలకు చెందిన 73 శాసనసభ స్థానాలలో కాంగ్రెసు 65, ప్రజా సోషలిస్టు పార్టీకి 2, కమ్యూనిస్టు పార్టీకి 1, స్వతంత్రులకు 5 వచ్చాయి.

---

## నెల్లూరు కాంగ్రెస్ అభ్యర్థులు



శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డి
(జనరల్)



శ్రీ బి. అంజనప్ప
(రిజర్వుడు)

గార్లకే మీ ఓట్లు వేయప్రార్థన

---



S. BRAHMA

## సోదె

సోదె చెపతానమ్మ - సోదెచెపతానె—
జన్నాడ కామాక్షి - జయవాక్కునివవె
కలుగొళ్లతల్లి ని - కృపు పలుకునిమ్మ
సూళూరుచెంగాళి - సూనృతమిమ్ము
కనకదుర్గాంబ - చక్కని వాక్కునివవె
కొల్లాపురమ్మ మా - కొలదైవతమవు

కాంగ్రెసుయెన్నిక - గమనిక పైన
విజయాపజయాల - విషయముగూర్చి
నన్ను చెపమన్నారు - వున్నదున్నట్లు
నెల్లూరుపెద్దలు - నిలవేసినేడు.

తగు దేశకాల పా - త్రాదులజూచి
గ్రహగతులను లెక్క - గట్టియోచించి
సోదె జెపుతానమ్మ - సోదెజెపుతానె
వున్నదివున్నట్లు - వూహించిచెపుత.

జరిగిపోయినది - నిజంబుచెప్పేవరు
జరుగుచున్నదిచెప్ప - వెంగెడిదేమి?
జరుగబోయెడిది - చెప్పుటయెకష్టంబు
ఆపని దేవత - లందరిదయను
నేచెప్పుతానమ్మ - నేమచెపుతానె.

ఎందరికో సోదె - ముందెజెప్పాను
చప్పుకజరిగె తు-చ-తప్పకుండ
ఈజిప్టు విషయంబు - యేమిచెప్పానొ
'నాజరు' నడగండి - నాసోదెనిజము
"కష్టమున్నది జయము-కడకునీ"దంటి
ఈడెనుమంత్రిత్వ - మూడునటంటి
ఐసను గెలుపునే - ననలెచెప్పాను.

నెహ్రూ నన్నడిగాడు - నిలవేసిమొన్న
ఆపద క్షణము - లేనకా తప్పనంటి
కాంగ్రెసుగెలుపు-నిక్కము తప్పదంటి
కాశ్మీరువిషయము - గట్టిగాఅడిగె
కడపట విజయము - గలుగునీకంటి
హర్షించి సోదెకు - ఐదెకరాలు
వావిళ్లచెరువులో - వ్రాసియిచ్చాడు
మున్ముందుఅధికార్లు-మంత్రితో తేలుస్తా్రు.
అమాట లట్లుంచు —

### రేబాల లత్సయ్య

రేబాల లత్సయ యె - లెక్షనుగూర్చి
అడుగుతున్నారు మీ - కనుమానమేల?
కాంగ్రెసుఅంత - ప్రక్కన నిల్చియుండ
పెదమంత్రి దాతృత్వ-పెమగొంద యుండ
తన దానశీలత - వెను నిల్చియుండ

రెడ్డి గారెగెలుపు - దొడ్డమెజార్టి.

### వెంకటరంగం

యెంకటరంగము - యేపాటివాసి?
కాంగ్రెసుపైయెప్డు - కత్తికడతాడు
ముందు ప్రజాపార్టి -మొదలె ఓడాడు
వెనక స్వతంత్రుడై - విరగబడ్డాడు
ఆరుమారుఓడి - సిగ్గుయినలేకుండ
తగుదునంటామళ్లీ - తారసిల్లాడు
పరులు చందాలిచ్చి - పంపింతురితని
స్వంతకాసెన్నిక - చెంతకురాదు
ఇతనిపప్పేమి చిమి - డింది బాబయ్యా!
సొంతదవేనాకు - కొంతైనజేరు
పకమూలేదు గొ - ప్పగ చెప్పకొను.
నాయకుండాలేదు - నలుగుర్లొ పెద్ద
చేసింది లే - దిక చేసేదిలేదు.
ప్రజలముందుకు వెళ్లి-నిజమాడలేదు
ఎందుకొచ్చినపీడ - ఇతనితో మనకు
కాంగ్రెసుచేసిన - ఘనసేవముందు
తుక్కు! పేతలపక-మెక్కడనిల్చు?
మానవయ్యాసెట్టి - మర్యాదగాను
ఓడినావను సొబగు -చూడకముందె
మామూలె కామాలె - మాకేమిలెండి?
ఓటర్లె గుణపాఠ - మొప్పజెపుతారు

### అంజనప్ప

అంజనప్పనుగూర్చి - అడుగుతారేమొ!
హరిజనుడికితోడు - అమరింది విద్య
వినయసేవాది - వివేకముల్గలవు
నెల్లూరులో చదివి - నేర్చాడుబుద్ధి
అన్నిట గుణవంతు - డైనఅభ్యర్థి
తప్పక గెలుపొందు —

—కొరవ 6వ పేజీలో

*** పోలింగు తేదులు ***

| | |
|---|---|
| ఉదయగిరి, నెల్లూరు | 1–3–57 |
| కావలి | 4–3–57 |
| కందుకూరు, బుచ్చి, సర్వేపల్లి | 7–3–57 |
| కొండపి,ఆత్మకూరు,సూళూరు | [illegible]–3–57 |

# వైశ్యులు లక్ష్మీనరసారెడ్డి, అంజనప్పగార్లకే ఓటుచేయాలె

## నెల్లూరు వైశ్యప్రముఖుల విజ్ఞప్తి

### 'గాంధీజీ, శ్రీరాములు మనకు ఆదర్శప్రాయులు'

దిగువ సంతకాలుచేసిన వైశ్య ప్రముఖులు నెల్లూరుజిల్లా ఆర్య వైశ్య సోదరులకు యీ క్రింది విజ్ఞప్తి గావిస్తున్నారు.

"ప్రస్తుతము జరుగుచున్న లోక్ సభ ఎన్నికలలో నెల్లూరు నియోజకవర్గమున కాంగ్రెస్ అభ్యర్థులుగా జనరల్ సీటుకు శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డి, రిజర్వుడు సీటుకు శ్రీ బి. అంజనప్ప గారలు పోటీచేస్తున్న విషయం తమకు తెలిసిందే. కుల, మతతత్వములకు అతీతమై విశ్వమానవ సౌభ్రాతృత్వమును కాంక్షించు కాంగ్రెసు మహాసంస్థను మరింత పటిష్టము చేయవలసిన ధర్మము ప్రతి భారతీయునిపై కలదని వేరుగా చెప్పబనిలేదు. భారత జాతిపిత గాంధీజీ, స్వరాష్ట్ర సాధనలో ఆత్మార్పణం చేసిన త్యాగమూర్తి పొట్టి శ్రీరాములు మనం గర్వించదగిన ఆదర్శ పురుషులు. వారి అడుగుజాడలలో నడువడం మన ధర్మం. కావున వైశ్య సోదరులందరు జాతీయ, అంతర్జాతీయ రంగాల్లో దేశం ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, కుల, బంధు పక్షపాతములకు తావివ్వక విశాల దృక్పథంతో కాంగ్రెసు అభ్యర్థులకు సంతోషముగా ఓట్లనిచ్చి విజయం చేకూర్చ వలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము".

ఇట్లు,

వాకాటి సంజీవ శెట్టి, వాకిచెర్ల వీరయ్య శెట్టి, పేమూరు లక్ష్మణగుప్త, నుంకు చెంగల్రాయ శెట్టి, నుంకు శంకరం, ప్రత్తి వరసింహాలు శెట్టి, పెనుబోలు సుబ్బయ్య శెట్టి, మారెడుగు వెంకటసుబ్బయ్య శెట్టి, బచ్చు గురవయ్య శెట్టి, అనుమాల శెట్టి వెంకటేశ్వర్లు, యడ్లపల్లి గోవింద శెట్టి, అయితా సుబ్బరాయులు శెట్టి, పద్మనాభుని రాధాకృష్ణయ్య శెట్టి, నానె జగ్గయ్య శెట్టి, పలిశెట్టి సుబ్బరాయులు శెట్టి, మునునూరు శ్రీరాములు శెట్టి, నానె శేషాచలం శెట్టి, నూతలపాటి గురప్ప శెట్టి, దొంతం శెట్టి కన్నయ్య శెట్టి, బొండా రామకృష్ణయ్య శెట్టి, కోలవర్తి సుబ్రహ్మణ్యం శెట్టి, పసుమర్తి సుబ్రహ్మణ్యం శెట్టి, యడ్లపల్లి వెంకటేశ్వర్లు.

## కాంగ్రెస్ విజయం

(మొదటి పేజీ తరువాయి)

న్నారు. ఈ నియోజక వర్గాలలో పర్యటించి వంతమంది మంత్రులు నెల్లూరులో గూడా లేరు. కమ్యూనిస్టు అభ్యర్థి స్వతంత్ర నియోజక వర్గమైన కనిగిరిలోనే కాంగ్రెసు అభ్యర్థికి 3, 4 వేలకు తక్కువలేని మెజారిటీ రాగలదని గ్రామాలు తిరిగివచ్చినవారు చెప్తున్నారు. 25 తేది దర్శి పోలింగు వాలిరెడ్డి విజయాన్ని ధృవపరచింది.

* * *

తెనాలి నియోజక వర్గంలో తమ అభ్యర్థిని పెట్టుకోడానికే ధైర్యంచాలక, కుల తత్వంతో కాంగ్రెసును దెబ్బతీయాలని, 50 వేల తెలగ ఓటర్లు వున్న కారణంగా, తెలగ కులస్థుడైన ఒక అభ్యర్థిని పెట్టారు. ఆచార్య రంగా గత పర్యాయం లాగా గ మండా ప్రతిగ్రామం పర్యటించారు; [illegible] నిష్పతంగా జరిగింది. 25 తేదీ

మూడు నియోజక వర్గాలలో జరిగిన పోలింగులోనే కమ్యూనిస్టు స్వతంత్ర అభ్యర్థి కంటే 40 వేల మెజారిటీ రాగలదనే వార్త వచ్చింది. తక్కిన మూడు నియోజక వర్గాలలో గూడా యింతకంటే బలం హెచ్చుతుందేగాని తగ్గదు. అందువల్ల రంగాగారి విజయం గొప్ప మెజారిటీతో వుంటుందిగాని, సామాన్యంగా వుండదు.

* * *

గుంటూరు నియోజక వర్గంలో చేరిన సత్తెనపల్లిలో జరిగిన పోలింగు సూచన ప్రకారం రఘురామయ్యగారి గెలుపు సందేహంలేదు సరే; కమ్యూనిస్టు స్వతంత్ర అభ్యర్థిమీద తేడా గూడా ఎక్కువగానే వుండగలదని తెలుస్తున్నది.

* * *

విజయవాడలో అచ్చమాంబ బలహీనమైన అభ్యర్థి అన్నారు. కాని ఆమె మంచి బలమైన అభ్యర్థిగా నేడు చెప్పబడుతున్నది. ఈ స్థానం తమకు రాదని కమ్యూనిస్టులే చెప్పుకుంటున్నారు.

గుడివాడలో గూడా తొర్లు వాస్మయబ్రహ్మ విజయం ఖాయమంటున్నారు.

* * *

బందరు కాంగ్రెస్‌లోని చీలికల మూలంగా రాదనుకొన్న స్థానం. కాని సందేహముండిన ప్రదేశాలు 25 తేది పోలింగు జరిగి, కాంగ్రెస్ అభ్యర్థికే అధిక సంఖ్యలో ఓట్లుపడ్డాయని తెలుస్తున్నది. కాబట్టి మండలి వెంకటకృష్ణారావు గెలుపుగూడా నిక్కంగానే భావించవచ్చు.

* * *

కాకినాడ సీటు కష్టమంటుండినారు. కాని ప్రతిపక్షాలకు చెందినవారు ఓట్లు చీల్చుకున్నందువల్ల, కాంగ్రెస్ గెలువగలదనే నమ్మకం కలిగింది. మాజీ రెష్టీవెంటు గవర్నరు తిరుమలరావు, బి. యస్. మూర్తిగారలు విజయమందగలరని తెల్పుతున్నది.

శ్రీకాకుళం జిల్లాలో రెండుస్థానాలు కాంగ్రెస్‌కే నంటున్నారు. విశాఖలోని గోలుగొండ నియోజకవర్గంలోగూడా కాంగ్రెస్‌లు గెలుపొందగలదట.

* * *

నాయకంటి శంకర రెడ్డి, వెంగళ రెడ్డిగారలు విరమించుకోవడంతో కర్నూలు కాంగ్రెస్ అభ్యర్థి పుష్పావతీభాయి విజయంసులభతరమైంది. వున్న స్వతంత్ర అభ్యర్థులెవరుగూడా లెక్కలోనివారు కాదట. ఇటీవల నంద్యాలలో జరిగిన ఒక పెద్దసభ కాశ్మీరులో సమస్యపై భారత ముస్లిములు వైఖరినిగూర్చి వేయబడిన ప్రశ్నలకు పుష్పావతీభాయి యిచ్చిన జవాబులు, వున్నతపద్ధతిలో జరుగుతున్న అతని ప్రచార ధోరణి ప్రశంసలు పొందినాయని ఆ నియోజక వర్గంలో పర్యటించివచ్చినవారు చెప్పారు. పుష్పావతీభాయి తప్పక గెలుపగలరన్నారు.

* * *

అనంతపురం నియోజక వర్గంలో కమ్యూనిస్టు నాగిరెడ్డి పరాజయం నిశ్చయమైపోయినది విధ యమని పరిశీలకులు చెప్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి పైడి లక్ష్మయ్యగారి విజయావకాశాలు ముందుకంటే హెచ్చినవన్నారు.

* * *

తిరుపతి నియోజకవర్గంలో అనంతశయనం గారు ధంకామీద దెబ్బగొట్టి గెలుస్తారు. వీరికి వ్యతిరేకంగా నిల్చిన స్వతంత్ర అభ్యర్థుల విషయం అనుకున్నవారేలేరని పత్రికా వార్తలు తెల్పుతున్నాయి.

ఈవిధంగా ఆంధ్రలో జరిగిన ప్రధమ పోలింగులో కాంగ్రెసుకు అనుకూలతే ఎంతగా వుండినది ప్రత్యక్షంగా తేలింది. 1955లో చేర్చిన పాఠాన్నే, యీదఫాగూడా కమ్యూనిస్టులకు, తక్కిన ప్రతిపక్షాలకు ఓటర్లు నేర్పగలరని ఆశించవచ్చు.

## Statement about ownership and other particulars of 'Zamin Ryot' Telugu Weekly.

| | |
|---|---|
| 1. Place of publication. | 170 Thipparajuvari St., Nellore (Andhra Pradesh) |
| 2. Periodicity of it's publication | Weekly |
| 3. Printer's Name<br>Nationality<br>Address | Sri N. Sreerama Murthy<br>Hindu<br>170 Thipparajuvari St., Nellore |
| 4. Publisher's Name<br>Nationality<br>Address | " |
| 5. Editor's Name<br><br>Nationality<br>Address | 1. Sri N. V. Rama Naidu<br>Managing Editor<br>Hindu<br>170 Thipparajuvari St., Nellore<br>2. Sri N SreeramaMurthy<br>Editor<br>Hindu<br>170 Thipparajuvari st., Nellore |
| 6. Names and addresses of individuals who own the Newspaper | Zamin Ryot (Trust) Committee consisting of seven members<br>1. Sri Marupuru Pitchi Reddy - President<br>Ranga Bhavan<br>170 Thipparajuvari St., Nellore.<br>2. Thoopili Parthasarathy<br>Secretary,<br>Kanakamma Sadan<br>170 Thipparajuvari St., Nellore.<br>3. Sri Nellore Venkatrama Naidu Member<br>Kanakamma Sadan<br>Nellore.<br>4. Sri Nellore Sree Rama Murthy "<br>170 Thipparajuvari St., Nellore.<br>5. Sri Gujjalapudi Venkata Subba Naidu "<br>Punnepalli<br>Bhatlakanapur P.O.<br>Via) Naidupet,<br>Nellore Dt.<br>6. Sri P. V. Ramana Reddy<br>Advocate "<br>Tobacco Gardens<br>Nellore.<br>7. Sri Yeddula Venkata Reddy "<br>kondam P. O.<br>Via) Naidupet<br>Nellore Dt. |

Nellore
1-3-'57

N. Sreerama Murthy
PUBLISHER.

Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Power Press, 170, Thipparajuvari St, Nellore.